


చదువు కొనాల్సిందేనా?

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక -74 గురువారం 22 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

## పాక్‌కు బుద్ధి చెప్పడంలో

# మోడీ ఫెయిల్

### -రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సిఎం రేవంత్



హైదరాబాద్: ట్రంప్ ఒ త్తిడికి మోడీ ప్రభు త్వం లొంగిపోయిందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పహల్గాం దాడి త ర్వాత దేశం అంతా ముక్త కం ఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని, కానీ, పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పడం లో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని సి ఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుం డా మోడీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని, గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీ ధుల్లో తిప్పుతున్నారని ఆయన విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మిగతాది 2లో...



## మావోయిస్టు అగ్రనేత

# ఎన్‌కౌంటర్

### ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్‌లో భీకర ఎదురుకాల్పులు

### మొత్తం 27 మంది మావోయిస్టులు హతం



- ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే...
- కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన
- మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (బసవరాజు) మృతి
- కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు

2లో.





## కేంద్రంపై కోర్టుకెక్కిన

# తమిళనాడు

- ఎన్ఈపీని అమలు చేయడంలేదని నిధులు ఆపేసిందని ఆరోపణ
- రాష్ట్రానికి రూ.2,151 కోట్లు విడుదల చే ఆదేశించాలని సుప్రీంలో పిటిషన్
- త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు సీఎం స్టాలిన్

2లో

## రక్తమోడిన

# రహదారులు

- కర్నాటకలో అదుపు తప్పిప్రైవేట్ ట్రావెల్స్ బస్సునుఢీకొన్న కారు
- గద్వాలకుచెందిన ఐదుగురు మృతి
- మృతుల్లో నలుగురు ఒకేకుటుంబానికి చెందిన వారు
- హయత్‌నగర్ సమీపంలోడిసిఎంను ఢీకొన్న కారు

2లో



## ప్రజా సమస్యల నుంచి

# దృష్టి మరల్చేందుకే

### కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందన

- కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం

హైదరాబాద్,**మే21(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారుమిగతాది 2లో...





# నెలాఖరులోగా

## రుతుపవనాల రాక

### భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కావాలి

### జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం

## కుంకీ ఏనుగులు

# వచ్చేశాయి



### పవన్ కల్యాణ్ కు కర్నాటక సిఎం పత్రాలు అందజేత



- బెంగుళూరులో అప్పగింతల కార్యక్రమం
- తొలి విడతగా అయిదు కుంకీలు స్వీకరణ
- కర్నాటక ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్

బెంగళూరు: **మే21(జర్నలిస్ట్ వార్త):** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి ఫలించింది.. రాష్ట్రంలో పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు, ఊళ్లపై పడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తూ.. ఎంతో మంది రైతుల, ప్రజల ప్రాణాలు తీసిన ఏనుగులను కట్టడి చేసేందుకు కర్నాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించే ప్రయత్నంలో ఆయన విజయం సాధించారు.

మిగతాది 2లో....

# అమ్మవారికి సారె

### సమర్పించిన చంద్రబాబు దంపతులు

### ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్న



2లో

# పాక్‌కు బుద్ధి చెప్పడంలో మోడీ ఫెయిల్

(మొదటి పేజి తరువాయి)

ఆయన విగ్రహానికి పూలమాల వేసి సిఎం రేవంత్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకి సొంతమని ఆయన అన్నారు.

1971 పాకిస్తాన్ పై ఇందిరాగాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. పాక్‌ను రెండు ముక్కలు చేసి శాశ్వత గుణపాఠం చెప్పారన్నారు. భారత్‌పై తీవ్రవాద ముసుగులో పాక్ దాడి జరిపితే ఇందిరాగాంధీ తెగువ చూపారన్నారు. దాదాపు 54 ఏళ్ల తర్వాత ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని ఆయన అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సిఎం రేవంత్ అన్నారు. గొప్పల కోసం బిజెపి పార్టీ తమ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోడీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని ఆయన విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల త్యాగాలను%పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోడీ గొప్పల కోసం



పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్‌గాంధీని విమర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నిలిచింది తెలంగాణ ప్రభుత్వమని క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన పనికి అభినందించడానికి కిషన్‌రెడ్డికి నోరు కూడా రాలేదని ఆయన విమర్శించారు. తన చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు కిషన్‌రెడ్డి రాహుల్‌గాంధీపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాశారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేస్తున్నారని, ఈ రోజు దేశం అంతా ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు రాజీవ్‌గాంధీని విమర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సిఎం చెప్పారు. దేశరక్షణ కోసం భారత జవాన్‌లకు అండగా నిలబడుతామని, దేశ సమగ్రత విషయంలో తాము రాజకీయాలు చేయమని, దేశ భద్రతకు తాము కట్టుబడి పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

# అగ్రనేత ఎన్ కౌంటర్

**ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే...**

**కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన**

**మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (బసవరాజు) మృతి**

**కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు**

**నక్సలిజం నిర్మూలనలో మైలురాయి: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా**

**2026 మార్చి కల్లా నక్సలిజం నిర్మూలన లక్ష్యం: కేంద్రం**



నారాయణపూర్ **మే21(జర్నలిస్ట్ వార్త):**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ కీలక పరిణామంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బుధవారం ఉదయం జరిగిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు, వారిలో బసవరాజు కూడా ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారని ఆయన తెలిపారు. బసవరాజు తలపై రూ.1.5 కోట్ల భారీ రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఉన్నాడని ఉదయం నుంచి ఇప్పటివరకు అనే కథనాలు వచ్చినప్పటికీ, అమిత్ షా చేసిన తాజా ప్రకటనతో ఆయన మృతి విషయం నిర్ధారణ అయింది.

**నక్సలిజం నిర్మూలనలో కీలక విజయం: అమిత్ షా**

ఈ ఘటనపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందిస్తూ, "నక్సలిజం నిర్మూలన దిశగా సాగుతున్న పోరాటంలో ఇదొక మైలురాయి లాంటి విజయం.



ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా భావించే నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా ఉన్నారు" అని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా నక్సలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో, పార్టీ ప్రధాన కార్యదర్శి స్థాయి నేత మరణించడం ఇదే మొదటిసారని అమిత్ షా తెలిపారు. భద్రతా దళాల సాహసోపేత చర్యలను ఆయన అభినందించారు. "ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కలిపి 54 మంది నక్సలైట్లు అరెస్టు కాగా, 84 మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా తన ఎక్స్ పోస్టులో వివరించారు.

# రక్తమోడిన రహదారులు

గద్వాల **మే21(జర్నలిస్ట్ వార్త):**
కర్ణాకట రాష్ట్రం విజయపుర జిల్లా మనగూలి సమీపంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదం లో ఐదుగురు మృతి చెందారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల టౌన్ బీసీ కాలనీకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన భా స్కర్(40) భార్య పవిత్ర(38) కొడు కు అభిరా మ్(12), కూతురు జ్యోష్ణ(14) మృతి చెందా రు. కారు డ్రైవర్ కూడా ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మరొక బాలుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి కుటుంబ సభ్యుల వివరాల మేరకు గద్వాల పట్టణం బీసీ కాలనీకి చెందిన భాస్కర్ కెనరా బ్యాంక్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నారు. కర్ణాటక లోని కుర్తికి కెనరా బ్యాంక్‌లో ప్రస్తుతం వర్క్ చేస్తున్నాడు. ఇటీవలే ఆయన హైదరాబాద్‌కు బదిలీ అయ్యాడు. బుధవారం తెల్లవారుజామున భాస్కర్‌తో పాటు ఆయన భార్య పవిత్ర, కొడుకులు అభిరామ్, ప్ర వీన్, కూతురు జ్యోష్ణతో కలిసి కర్ణాటకలోని మురుడేశ్వర్ దేవాలయానికి దైవ ద ర్శనానికి బయల్దేరారు. తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో కారు అదుపుతప్పి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో భాస్కర్, పవిత్ర, జ్యోష్ణ, అభిరామ్‌తో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. పదేళ్ల బాలుడు ప్రవీన్ తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం వారి ఇంటి దగ్గర తల్లి ఉషేనమ్మ మాత్రమే ఉన్నది. డెడ్ బా డీలను తీసుకొచ్చేందుకు బంధువులు సంఘటన స్థలానికి తరలివెళ్లారు. అతి వేగంతో కా రు డిసిఎంను ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం ఉదయం హ యత్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ తెలిపిన వివరా ల ప్రకారం%ఔ%. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్‌కు చెందిన పిన్నింటి శ్రీనివాస్‌రెడ్డి కు మారుడు చంద్రసేనారెడ్డి (24) డిగ్రీ పూర్తి చేశా డు. చుంచు జంగారెడ్డి కుమారుడు చుంచు వర్శిత్‌రెడ్డి (23) విద్యార్థి, చుంచు శ్రీనివాస్‌రెడ్డి కు మారుడు చుంచు త్రినాథ్‌రెడ్డి (24), ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు పవన్ కళ్యాణ్‌రెడ్డి (24 ) నలుగురు కలిసి స్కోడా కారు ఎంహెచ్ 02 డిజి 0771లో మంగళవారం రాత్రి పెద్ద అంబర్‌పేట్‌లోని ఓ రిసెప్షన్‌కు వెళ్లారు. తిరిగి అక్కడి నుండి ఉప్పల్ నారపల్లిలో ఉన్న వ్యవసాయ క్షే త్రం వద్ద రాత్రి గడిపారు. బుధవారం ఉదయం తెల్లవారు జామున



నారపల్లి నుండి కుంట్లూర్‌కు ఇంటికి తిరుగు ప్రయాణంలో కుంట్లూర్ వద్ద అ తి వేగంతో డిసిఎం టిఎస్ 07 యుకే 2664 కుం ట్లూర్ నుండి పసుమాములకు వెళుతున్న డిసిఎంను కారు అతివేగంతో ఢీకొట్టడంతో కారులో ఉన్న చంద్రసేనా రెడ్డి, వర్శిత్‌రెడ్డి, త్రినాథ్‌రెడ్డి అ క్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాల పాలై న పవన్‌కళ్యాణ్‌రెడ్డిని హయత్‌నగర్ సన్‌రైజ్ అసపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వా రసులను కోల్పోయిన మూడు కుటుంబాలు గుం డె పగిలేలా రోదించడంతో అందరిని కంటతడి పె ట్టించాయి. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రె డ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యా మ మల్లేష్ హాజరై మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించారు.

# పాలమూరు-రంగారెడ్డిలపై సిబిఐ విచారణ - నాగం కేసును కొట్టివేసిన సుప్రీం

న్యూఢిల్లీ,**మే21(జర్నలిస్ట్ వార్త):**
పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోలేమని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ బివి.నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. నాగం తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో పెద్ద మోసం జరిగిందని, ప్రభుత్వ ఖజానాకు 2వేల 426 కోట్ల రూపాయల నష్టం జరిగిందని వాదించారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రకారం 65 శాతం పంపులు, మోటార్ల కోసం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులు చేయాలని, 35 శాతం సివిల్ వర్క్సకు, మేఘాకు చెల్లింపులు చేయాలని ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కానీ.. అంతర్గత ఒప్పందం ప్రకారం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులను 65 శాతం నుంచి 20 శాతానికి తగ్గించారని, మేఘాకు 80 శాతం చెల్లింపులు జరిగాయని.. 65:35 నుంచి 20:80కు ఎలా మారిందని ప్రశాంత్ భూషణ్ పాయింట్ లేవనెత్తారు. ఇందులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని సుప్రీంలో వాదనలు వినిపించారు.'మేఘా' తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదించారు. తెలంగాణ హైకోర్టులో దీనికి సంబంధించిన 5 పిటిషన్లు కొట్టివేశారని, ఇందులో ఎలాంటి ఫ్రాడ్ జరగలేదని కోర్టు స్పష్టం చేసిందని సుప్రీం కోర్టుకు చెప్పారు. సీవీసీ కూడా ఇందులో ఏమి లేదని తేల్చిందని, ఎస్టిమేషన్ పెంచడాన్ని తప్పు పడుతున్నారని రోహిత్గీ వాదించారు. బీహెచ్‌ఈఎల్? కూడా ఇందులో ఫిర్యాదు చేయలేదని, ఏదో ఒక డాక్యుమెంట్ తెచ్చి కేసులు వేస్తున్నారని సుప్రీం కోర్టులో వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

# కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు

## ఎన్‌ఈపీని అమలు చేయడంలేదని నిధులు ఆపేసిందని ఆరోపణ

**మే21(జర్నలిస్ట్ వార్త):**
జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానంలో ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని డీఎంకే ప్రభుత్వం వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ సూత్రం ప్రకారం, విద్యార్థులు ఇంగ్లిష్ మరియు ప్రాంతీయ భాషతో పాటు మూడో భాషను కూడా నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, ఇది దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నమని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తూ, ద్విభాషా విధానానికే కట్టుబడి ఉంది. ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ, భారతీయ భాషల పునరుద్ధరణకే త్రిభాషా సూత్రమని కేంద్రం చెబుతోంది. పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని గత ఏడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందని గుర్తుచేసింది. ఈ పథకం కింద రూ.3,585.99 కోట్ల కేటాయింపు జరిగిందని తెలిపింది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ.2,151 కోట్లు గత ఏడాది ఏప్రిల్ 1 నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది. అయితే, ఈ మొత్తంలో ఒక్క వాయిదా కూడా కేంద్రం విడుదల చేయలేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. "జాతీయ విద్యా విధానం, పీఎం శ్రీ పాఠశాలల పథకాల అమలుతో సమగ్ర శిక్ష నిధుల విడుదలను కేంద్రం ముడిపెట్టడమే నిధులు విడుదల చేయకపోవడానికి స్పష్టమైన కారణం. ఈ రెండు పథకాలు వేర్వేరు" అని రాష్ట్ర ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసేలా తమపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించింది. నిధుల నిలిపివేత సహకార సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానంలో జోక్యం చేసుకోవడమేనని డీఎంకే ప్రభుత్వం వాదించింది.

# ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే

(మొదటి పేజి తరువాయి)

.దిక్కుతోచని స్థితిలోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనుమరుగై, కమీషన్ల రాజ్యం నడుస్తోందని విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే స్వయంగా కమీషన్లు లేనిదే పనులు జరగడం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను, నల్గొండలో సుంకిశాల ప్రాజెక్టు కుప్పకూలిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధితులకు సహాయం అందించడంలో, ఘటనలపై స్పందించడంలో విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. "కమీషన్ల మీద ఉన్న ఆరాటం, సహాయక చర్యలపై కూడా చూపలేకపోయారు. మృతదేహాలను వెలికితీయడానికి కూడా సాహసం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో వెనక్కి తగ్గేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. "మీరు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి? తులం బంగారం, నాలుగు వేల రూపాయల పింఛన్ల హామీ ఏమైంది? వీటిపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం" అని అన్నారు. చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తాయని, నిజాయతీ ఓడిపోదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నోటీసులు కేవలం చిల్లర ప్రయత్నాలని, దూదిపింజల్లా ఎగిరిపోతాయని కేటీఆర్ తేలిగ్గా కొట్టిపారేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారిని తిరస్కరించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

------

# ఎగ్జిబిటర్లతో కుదరని సయోధ్య

## థియేటర్ల మూసివేతకే మొగ్గు

హైదరాబాద్,:ఆంధ్ర- తెలంగాణ ఎగ్జిబిటర్లు ఆందోళన ఉధృతం అవుతుంది. రెంటల్ బేసిస్‌లో షోలు ప్రదర్శించలేమని, పర్సంటేజ్ విధానంలో అయితేనే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో సినిమాలు నడిపిస్తామని ఎగ్జిబిటర్లు తేల్చి చెప్పడంతో చర్చలు జరుగుతున్నాయి. నిర్మాతలకు, ఎగ్జిబిటర్లకి మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో బుధవారం ఫిలిం ఛాంబర్ పెద్దలతో ఎగ్జిబిటర్లు జరిపిన భేటీ ముగిసింది. ఈ భేటీలో నిర్మాతలు-ఎగ్జిబిటర్లు మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని సమాచారం. థియేటర్లలో సింగిల్ స్క్రీన్?ల వల్ల వచ్చే నష్టాలను చెప్పుకొచ్చారు ఎగ్జిబిటర్లు. నిర్మాతలతో మాట్లాడి లాభాల్లో వాటా ఇప్పించాలని ఫిలిం ఛాంబర్ పెద్దలను విన్నవించుకుంటున్నారు. నేడు సినీ నిర్మాతలు దిల్ రాజు, సురేష్ బాబు, నాగ వంశీ, రవి తదితరులతో ఫిల్మ్ ఛాంబర్ భేటీ అయింది. మే24 లోపు పూర్తిస్థాయిలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య భేటీ ఉండనుందని ఫిలిం ఛాంబర్ నిర్ణయించింది. అయితే, ఈ మీటింగ్‌లో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నట్టే ఫస్ట్ వీక్ లాభాల్లో వాటాని కేటాయిస్తారా? లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరి ఎగ్జిబిటర్ల డిమాండ్?ను నిర్మాతలు ఏ విధంగా స్వాగతిస్తారనే ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం థియేటర్ల బంద్ ఎంత వరకు కరెక్ట్ అనే వాదన మరో పక్క వినిపిస్తోంది. జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించారు. అద్దె విధానంలో సినిమాలను ప్రదర్శించలేమని, మల్టీప్లెక్స్?లకు చెల్లించినట్లు పర్సంటేజ్ రూపంలో చెల్లిస్తేనే సినిమాలను ప్రదర్శిస్తామని నిర్మాతలకు లేఖ రాయాలని ఎగ్జిబిటర్ల తీర్మానించిన విషయం తెలిసిందే.

# అమ్మవారికి సారె సమర్పించిన చంద్రబాబు దంపతులు

## ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్న చంద్రబాబు దంపతులు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్నారు. తన భార్య నారా భువనేశ్వరితో కలిసి ఆయన ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకున్నారు. అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కుంకీ ఏనుగులు వచ్చేశాయి

(మొదటి పేజి తరువాయి)

బెంగళూరులోని విధాన సౌధాలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డి కె శివకుమార్ లు ఆంధ్రప్రదేశ్‌కు అయిదు కుంకీ ఏనుగుల కు సంబంధించిన పత్రాలను ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కు అందజేశారు.. అలాగే ఆ అయిదు ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం తరపున ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, అటవీ పర్యావరణశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అప్పగించారు. ఆ ఏనుగులకు రంజని, దేవా, కృష్ణా, అభిమన్యు, మహేంద్రగా నామకరణం చేశారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతామన్నారు పవన్

### కుంకీ ఏనుగులు ఏం చేస్తాయ్?

కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. కాగా, ఎపిలో ఏనుగుల గుంపులు పంట పొలాలు ధ్వంసం చేయడం, కొన్ని సందర్భాల్లో మనుషులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. ఈ సమస్యల నివారణకు కుంకీ ఏనుగులు అవసరం. కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ నుంచి కుంకీ ఏనుగులు పొందేందుకు పవన్ కళ్యాణ్ కొన్ని నెలల క్రితం బెంగళూరు వెళ్ళి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రులతో సమావేశమై తమ రాష్ట్రంలోని సమస్యను వివరించారు. తమ రాష్ట్రం నుంచి ఆరు కుంకీ ఏనుగులు పంపేందుకు అక్కడి ప్రభుత్వం అంగీకరించింది. వాటిని ఈ రోజు అప్పగించడం విశేషం.

# ఐటీ రంగానికి పునాదులు వేసిన దివంగత నేత

## - నిరుపేదలకు అండగా నిలిచిన నాయకులు

**- మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతి - ఘనంగా నివాళులు అర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే**






**హనుమకొండ/మే 21(జర్నలిస్ట్ వార్త):** భారతదేశ ఐటీ రంగానికి పునాదులు వేసిన నిర్మాత, మాజీ ప్రధానమంత్రి దివంగత నేత రాజీవ్ గాంధీ 34వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాలవేసి నివాళులు అర్పించారు. హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్న ప్రతి ఒక్కరూ ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ తీసుకుందామని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సరఫరా పునరుద్ధరణ



**పర్వతగిరి/మే21(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండల కేంద్రంలో కొత్తవాడ కాలనీలో గత ఐదు రోజులుగా మంచినీటి సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపిడిఓకు బుధవారం పిర్యాదు చేశారు. వెంటనే స్పందించి ఎంపిడిఓ శంకర్ నాయక్, మిషన్ భగీరథ గ్రిడ్ ఎ ఈ ఈ హరీష్ పర్వతగిరి జీపీ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది సహాయం తో పర్వతగిరి మండల కేంద్రంలోని కొత్తవాడ కాలనికి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

# తాగునీటి కోసం ఇక్కట్లు

## -ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**పర్వతగిరి/మే21(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలో నీ కొత్తవాడ కాలనీలో గత ఐదు రోజులుగా మంచినీటి సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో తాగునీటికి నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంతుర్తి దిలీపు, మంతుర్తి విజయ, తుంగ ఎల్లయ్య, నూనె యాదగిరి, నూనె మల్లేశం, నూనె అనసూయ ,నూనె రజిత, నూనె మనీ, శ్రీశైలం, చెవ్వ పద్మ ,జంగ శ్రీలత ,నూనె రమాదేవి , భైరబోయిన రామ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఆరు నెలల క్రితం కాలనీలోని పాత మంచినీటి పైపులైను రిపేరుకు రాగా అట్టి పైపులైను రిపేర్ చేయకుండా జిపి సిబ్బంది వదిలేసారన్నారు. గ్రామంలో అన్నిచోట్ల పాత పైప్ లైన్ నుంచి మంచినీటి సరఫరా చేస్తున్నారని, మా కాలనీలో కనీసం పాత పైపులైనును రిపేరు చేస్తే మంచినీటి సరఫరా అయ్యేదని వాపోతున్నారు. జిపి సెక్రెటరీ కి, సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తామన్న. నీ ఇష్టం ఉన్న దగ్గర చెప్పుకో అని సెక్రెటరీ పొంతన లేని సమాధానం చెబుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మంచినీటి సమస్య తీర్చాలని వారు కోరుతున్నారు.

# రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి

## మెగా రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు






**హనుమకొండ/మే 21(జర్నలిస్ట్ వార్త):** మాజీ భారత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ, వర్ధంతి వేడుకలను బుధవారం హనుమకొండ పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో నేషనల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉదయ్ భాను, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో సుమారు 60 మందితో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే



నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంస పత్రాలను ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం తలసేమియా వ్యాధితో బాధపడుతు చికిత్స పొందుతున్న వారిని సందర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యులు ఈవి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అశ్విన్ రాథోడ్, రమాకాంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ నేహాల్, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెవ్వ శివరామకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, జిల్లా, మండల, డివిజన్, గ్రామ యూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాలలో పోటెత్తిన భక్తులు

## -ఆధ్యాత్మికతను చాటిన సరస్వతీ పుష్కరాలు







**కాళేశ్వరం/మే21(జర్నలిస్ట్ వార్త):**

త్రివేణి సంగమంలో బుధవారం పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు తమ శక్తి కొద్ది దానాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమించిన కాళేశ్వరంలో ప్రవహిస్తున్న అంతర్వాహిని సరస్వతి నది బ్రహ్మపత్ని పేరిట వెలియడం విశేషం. త్రిలింగ క్షేత్రంలో లింగాకారంలో యముడు, శివుడు ఒకే పానవట్టంపై సాక్షాత్కరించడమే కాకుండా, ఈ ఆలయంలో అత్యంత ప్రాశస్త్యం ఉన్న చరిత లిఖించి ఉంది. భక్తులకు మోక్షాన్ని ఇచ్చే శివుడు, పాపాత్ములకు పనిష్మెంట్ ఇచ్చే యముడు ఒకే చోట వెలిసిన చరిత్ర కాళేశ్వరం సొంతమనే చెప్పాలి. మరో వైపున ఉత్తరాదిన దేవదారుకారుణ్యం విస్తరించిన కశ్మీర్ లో బాల సరస్వతిగా ఉద్భవించిన అమ్మవారు దండకారణ్యంలోనే మరో రెండు రూపాలలో సాక్షాత్కరించడం తెలంగాణాకే తలమానికంగా నిలుస్తోంది. నిర్మల్ జిల్లా బాసరలో జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనం ఇస్తుండగా కాళేశ్వరంలో మహా (పొడ) సరస్వతిగా ఆశీస్సులను అందిస్తోంది. హిమాలయాల్లో పుట్టిన సరస్వతి నది అంతర్ధానం అవుతూ అక్కడక్కడ తన ఉనికిని బయటపెడుతూనే ఉంది. శతాబ్దాల క్రితమే భౌగోళికంగా వచ్చిన మార్పుల వల్ల అంతర్ధానం అయిన సరస్వతి నది రెండు నదులు సంగమించే కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహిస్తోందని పురాణ ఇతిహాసాలు చెప్తున్నాయి. దేశంలో అత్యంత అరుదైన సరస్వతి నదికి దక్షిణాది రాష్ట్రాల్లోనే ఒకే ఒక చోట పుష్కరాలు జరుగుతున్నాయి. అది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కావడం విశేషం. అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది కూడా మహా సరస్వతిగా అవతరించిన కాళేశ్వరంలోనే ఉండడం ఇక్కడ మరో ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న కాళేశ్వరం తెలంగాణ, మహారాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నది. కీకారణ్యాలు కూడా విస్తరించడం వల్ల కాళేశ్వరం చరిత్ర సరస్వతి నది పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసింది.

### ఏడో రోజున..?

పుష్కర నదిలో పుణ్య స్నానం ఆచరించిన తరువాత దాన ధర్మాలు చేయడం కూడా ముఖ్యమని పూర్వీకులు చెప్పేవారు. ఇందులో భాగంగా నేటికీ కూడా పుష్కర నదీ తీరంలో దానాలు చేసే సాంప్రాదాయం కొనసాగుతోంది. ఏడో రోజున గృహదానం, పీటల దానం, శయ్య దానం చేయడం వల్ల శుభం కలుగుతోందని చరిత్ర చెబుతోంది. అయితే ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏంటంటే... ఆథ్మాత్మిక భావనతో పుణ్య స్నానాలు చేయడం వల్లే ఫలితం దక్కదు... దాన గుణాన్ని కూడా అలవర్చుకోవాలన్నదే నాటి తరం అభిమతం. అయితే ఇప్పుడిదో సెంటిమెంట్ గా మారిపోయి పెద్దలు ఆచరించారని, మేమూ ఆచరిస్తున్నామని దానాలు చేస్తున్నారు. వాస్తవంగా పుణ్య స్నానం ఆచరించి పునీతులు కావడం కాదు మానవత్వాన్ని ప్రదర్శించడంతోనే పరిపూర్ణత దక్కుతుందన్నదే ఈ ఆచారంలో దాగి ఉన్న నిగూఢత.

గోదావరి నది ప్రవహించే ఎగువ ప్రాంతానికి త్రివేణి సంగమంగా ఉన్న కాళేశ్వరం ప్రాంతానికి చాలా వైవిధ్యమైన పరిస్థితులు ఉంటాయి. ఎగువ ప్రాంతంలో మానేరు లాంటి చిన్న చిన్న నదులు మాత్రమే గోదావరి నదిలో కలుస్తుండడం వల్ల నీరు అంతగా గోదావరి నదిలో కనిపించదు. కానీ కాళేశ్వరం వద్దకు చేరుకున్న తరువాత ప్రాణహిత నది నుండి భారీగా జలాలు గోదావరి నదిలో వచ్చి కలుస్తూనే ఉంటాయి. దీంతో కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నీటి కొరత అనేది ఉండదన్నది వాస్తవం. అయితే ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమించడం వల్ల, దిగువ ప్రాంతానికి వస్తున్న గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉండడం వల్ల కాళేశ్వరం ప్రాంతంలో నది తీరం అంతా వెడల్పుగా విస్తరించింది. ఇక్కడ గోదావరి దాదాపు 2 నుండి 3 కిలో మీటర్ల మేర ప్రవహిస్తోంది. నది ప్రవహానికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ఇసుక కనిపిస్తుండడంతో నీటి ప్రవాహం చిన్న పాయలా కనిపిస్తూ ఉంటుంది. కానీ ఎగువ గోదావరితో పాటు దిగువ గోదావరి ప్రాంతంలో కన్న ఎక్కువ నీటి లభ్యత కాళేశ్వరం త్రివేణి సంగమంలోనే ఎక్కువ ఉంటుంది. నీటి ప్రవాహం కూడా దిగువ ప్రాంతానికి సాగుతున్నందున కాళేశ్వరంలో పుణ్య స్నానాలు చేయడం వల్ల రుగ్మతలు సోకే అవకాశం కూడా ఉండదు.

### అక్కడ అలా ఇక్కడ ఇలా...

త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు పుష్కర స్నానాలతో తన్మయత్వం చెందుతున్నారు. చిన్నా, పెద్దలంతా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు చేస్తూ సంభ్రమాశ్చార్యాల్లో మునిగిపోతున్నారు. శివ నామస్మరణతో పాటు సరస్వతి నదిని పూజిస్తు పుష్కర స్నానాలు చేస్తుంటే... త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరం హర హర మహదేవ అంటూ భక్తులు నినదిస్తున్నారు. మరో వైపున ఈ భోళా శంకరుని కోసం శంఖం ఉదుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు.

# తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం



**చింతకాని/మే21(జర్నలిస్ట్ వార్త)**
చింతకాని మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం బుధవారం సాయంత్రం చింతకాని మండల పార్టీ కార్యాలయంలో నున్న తాజుద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శుల కమిటీల పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అరహ కమిటీ కన్వీనర్ శ్రీ వాసిరెడ్డి రామనాథం మధిర నియోజకవర్గ గ్రామ మండల కమిటీల పరిశీలకులు గుత్తా సీతయ్య బోనకల్ మండలం కమిటీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చింతకాని మండల సీనియర్ నాయకులు నమ్మక గోపాలరావు పెంట్యాల రామారావు మల్లెల సత్యనారాయణ మల్లెల వెంకటేశ్వర్లు గంటా సత్యనారాయణ కూచిపూడి సుధాకర్ లగడపాటి నాగేశ్వరరావు వారితోపాటు 16 గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.మండల టిడిపి అధ్యక్షులుగా తేలుకుంట్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులుగా నన్నక రామారావు ప్రధాన కార్యదర్శిగా దారగాని రామారావు కార్యనిర్వాక కార్యదర్శిగా ఎస్కే అమీన్ సాహెబ్ ఎన్నికయ్యారు వీరికి నియామక పత్రాన్ని డాక్టర్ రామనాథం గుత్తా సీతయ్య అందించారు.

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి



**రాయపర్తి/మే21(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గుగులోత్ సునీత అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలలో విద్యార్థులకు కరాటే,డ్రాయింగ్ మరియు క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్,డ్యాన్స్ అంశాలు,స్పోర్ట్స్ అండ్ గేమ్స్, విలువలు విద్యా అనే అంశాల పైన 15 రోజుల శిక్షణ తరగతులు నేటితో ముగిశాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మానసికంగా,శారీరక ఉల్లాసం కొరకు కరాటే,డాన్స్, గేమ్స్ ఉపయోగ పడుతాయని అన్నారు.విద్యార్దులు చదువు తోపాటు ఆసక్తి ఉన్న అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు పి.సురేందర్, పిడి.కె. శ్రీనివాస్, డ్రాయింగ్ మాస్టర్ విక్రమ్,సాంబయ్య,దేవయ్య, ఉమాదేవి, యోగాశ్రీ, శోభ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేత



**రాయపర్తి/మే 21(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన బీరెల్లి మహేందర్ ఇటీవల గుండె పోటు తో మరణించాడు.విషయం తెలుసుకున్న అతని బాల్య మిత్రులు బుధవారం మహేందర్ కుటుంబాన్ని పరామర్శించి 23000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన ఎనగందుల వనజ ఇటీవల అనారోగ్యంతో వారి కుటుంబానికి బాల్య మిత్రులు 22000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కుంట రమేష్,మల్యాల మధు,రజాక్,పెండ్లిరాజు,సంతోష్, ప్రవీణ్,రేసు శ్రీకాంత్,సారయ్య,కృష్ణ,అశోక్, ఇక్బాల్,జక్కుల రాజయ్య, శ్రీకాంత్ ,సిహెచ్ కృష్ణ కుమార్,అశోక్,సాబీర్, చిన్నల రాజు,పూజారి సంతోష్ ,మామిడాల అశోక్ బాబు,పెండ్యాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట/మే21(జర్నలిస్ట్ వార్త):** శ్రీ ఆంజనేయ స్వామి మండల దీక్షలో భాగంగా నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఇరుముడి కట్టుకున్న కన్నె స్వామి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ హాజరై నారు.ఈ కార్యక్రమం లోనర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, కత్తి స్వామి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కన్నె స్వాములు చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, గద్దం భీష్మ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, 5వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల మధు, గద్ద అఖిల్, మచ్చకంటి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెట్టిన యూనిక్ ఐడి నెంబర్ ను ప్రతి ఒక్కరైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**- వెంకట రామారావు**



**తల్లాడ/మే21(జర్నలిస్ట్ వార్త):** కేంద్ర ప్రభుత్వం పెట్టిన యూనిక్ ఐడి నెంబర్ ను ప్రతి ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని భాజపా నాయకులు వెంకట రామారావు అన్నారు.బుధవారం రైతు వేదికలో భాజపా నాయకులు ఆ పతి వెంకట రామారావు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించినారు రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని అన్నారుగూడెం రైతు వేదికల వద్దకు వచ్చి రైతులు కు కేంద్రం ప్రవేశపెట్టిన బహుళ ఉపయోగకరమైన కార్డులను పొందగలరని విజ్ఞప్తి చేశారు. తల్లాడ మండల కేంద్రంలో అన్నారుగూడెం గ్రామంలో రైతు వేదికలోరైతుల కమతాలకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వాలనే ఆలోచనతో ఈనెల 5వ తారీఖు నుండి కేంద్ర ప్రభుత్వం ప్రతి కమతానికి ఒక యూనిక్ ఐడి నెంబర్ తో దేశవ్యాప్తంగా గుర్తింపు కార్డును అండిస్తుందని, ఇదే ప్రక్రియ మన గ్రామములో గత వారం రోజుల నుండి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి హసీనా బేగం రైతులకు అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయుచున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువు రైతులు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు దుగ్గిన్నె వెంకటయ్య దొబ్బల రమేష్ చిలుకూరి రాములు తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామి దేవస్థానము అభివృద్ధి కి 25000 రూపాయలు



**పెనుబల్లి/మే 21(జర్నలిస్ట్ వార్త):**
దేవాలయం అంటే కేవలం గుడి కాదు అది భక్తుల నమ్మకం ఆ భక్తి భావాన్ని నిలబెట్టిన మహాదాత పోట్రు ప్రవీణ్ వంగా ముత్యాల బంజరు శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానము అభివృద్ధి కి రూ 25000రూపాయలను బుధవారం విరాళం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వంగా ముత్యాల బంజర గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి పోట్రు లక్ష్మయ్య సేవా ట్రస్ట్ చైర్మన్ గా నా వంతు సహాయంగా అందించడం జరిగిందన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలు కొనసాగిస్తాం



**రాయపర్తి/మే21(జర్నలిస్ట్ వార్త):** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ ???? వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అన్నారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల యూత్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్,మాచర్ల ప్రభాకర్, చిర మల్లయ్య,పాల్వంచ కోటేశ్వర్,మాందాటి సుదర్శన్ రెడ్డి,ఐరెడ్డి ఎల్లా రెడ్డి,గారే బిక్షపతి, ఎస్ కె రఫీక్,కందుకూరి కృష్ణ,పిరని ప్రవీణ్,కుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా ఇంటి మణి దీపం



తల్లాడ/మే21(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం బిల్లుపాడు పంచాయతీ, బంజరాయి అంగన్వాడీ కేంద్రం పరిధిలో తుమ్మ సునీత భర్త సైదులు రెండవ సంతానం గా ఆడ బిడ్డ కు జన్మనిచ్చిన సందర్భంగా బుధవారం మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్ వారికి స్వీట్స్, పండ్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సత్కరించారు.ఆడ పిల్లల్ని బాగా చదివించి అన్నిరంగాలలో ముందుండే లాగా ప్రోత్సహించాలని చెప్పారు. ఎంపీడీఓ సురేష్ బాబు మాట్లాడుతూ ఆడపిల్లలకు మంచి విద్యే మంచి భవిష్యత్ అన్నారు ఏసీడీపీఓ నవ్య మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆడ పిల్ల మహాలక్ష్మి అన్నారు. డాక్టర్ నీమా మాట్లాడుతూ ఆడ పిల్లలు, మహిళ లు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని రక్త హీనత రాకుండా కాపాడు కోవాలని గ్రామస్తులకు తలిపారు. ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపెర్వైజర్లు రోజా, రత్నకుమారి, సత్యవతి,అంగన్వాడీ టీచర్స్ భవాని, మాధవి, సంతోషం,పంచాయతీ సెక్రటరీసాయి కుమార్, లక్ష్మి, ఏ ఎన్.ఎం శ్రావణి, ఆశా కార్యకర్త మేరీ మరియు గ్రామస్తులు పాల్గొని పాపను దీవించి తల్లీ దండ్రులకు శుభాకాంక్షలు అందించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 13.42లక్షల ఎకరాల్లో సాగు



**సత్తుపల్లి/మే21(జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వానాకాలం సాగు 13,42,131 ఎకరాలుగా అధికారులు ఖరారు చేశారు. జిల్లాలో అధికంగా 4,179,82 ఎకరాల్లో పత్తి సాగు చేపట్టేందుకు రైతు సోదరులు మొగ్గుచూపుతున్నారని అధికారులు బుధవారం వెల్లడించారు. తర్వాత స్థానంలో వరి, మొక్కజొన్న, ఆయిల్ ఫామ్ తదితర పంటలు ఉన్నాయి. అడపాదడప కురుస్తున్న వర్షాలతో రైతులు వేసవి దిక్కులకు సన్నద్ధం అవుతున్నారు. ఈ చిరుజల్లులకు కర్షకులు తొందరపడి సాగు పనులు మొదలు పెట్టొద్దని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.ఖమ్మం జిల్లాకు మరో మూడు రోజులు వర్షాలకు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.

# హనుమాన్ జయంతి, బక్రీద్ సోదరభావం తో జరుపుకోవాలి

ఏసిపి రమణమూర్తి



**ఖమ్మం/మే21(జర్నలిస్ట్ వార్త):** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్, హనుమాన్ జయంతి నీ ఖమ్మం జిల్లాలో సోదరభావం తో జరుపుకోవాలి అని టౌన్ ఏసిపి రమణమూర్తి అన్నారు. శాంతియుత వాతావరణం లో జరుపుకోవడానికి బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను అక్రమంగా రవాణా చేస్తే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

**-హెచ్ఎం స్వరూప**



**నర్సంపేట/మే21(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి అని హెచ్ఎం స్వరూప అన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. చిన్నారులకు యోగా,డాన్సు,చిత్రలేఖనం,స్పోకెన్ ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆసక్తి ఉన్న అంశాలపై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఏపిసి చైర్మన్ జిల్లెళ్ల భవాని,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఇంటికి వెలుగు



**కల్లూరు/మే21(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మండలం చంద్రు పట్ల గ్రామంలో కలెక్టర్ ఆదేశానుసారం మా ఇంటి మణిదీపం కార్యక్రమం బండి శైలజ, సాయికుమార్ దంపతులకు ఆడబిడ్డ జన్మించిన కారణంగా సీడిపివో నిర్మలా జ్యోతీ అధ్యక్షతన బాలింత ఇంటికి వెళ్లి స్వీట్స్, పండ్లు ఇచ్చి శాలువా తో తల్లిదండ్రులను, అమ్మమ్మ ,తాతలను బుధవారం సన్మానించారు. ఆడపిల్ల ఇంటికి వెలుగు అని అడబిడ్డను మగ పిల్లవాడితో సమానంగా పెంచాలని చదివించాలని తల్లిదండ్రులకు ఎండీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితి సెక్రటరీ,సూపర్వైజర్ సుజాతా, ఏఎన్ఎం విజయ కుమారి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్ లు తల్లులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మర్లపాడు సొసైటీల లో జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎంఎల్యే రాగమయి దయానంద్







**సత్తుపల్లి/మే21(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం, మర్లపాడు లో రైతన్న లకు జీలుగు విత్తనాలను బుధవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతీ ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలిపారు. దేశం లో ఎక్కడ లేని విదంగా ఒక్క తెలంగాణ రాష్ట్ర %శీ% లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, మంత్రి పొంగులేటి మరియు రాష్ట్ర మంత్రులు ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పిఏసిఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవ రెడ్డి, ఏ ఓ, ఏఈఓ, పిఏ సిఎస్ చైర్మన్ సోమిరెడ్డి , వేంసూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహనరావు, గడిపర్తి శ్రీను,సత్తుపల్లి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణం మాజీ కౌన్సిలర్స్, పట్టణం కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు,మర్లపాడు వేంసూరు కార్యకర్తలు, రైతు సోదరులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# వర్షపు జల్లులలో నడుచుకుంటూ

## స్టాళ్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే







**కాళేశ్వరం/మే21(జర్నలిస్ట్ వార్త):** చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన మధు యంత్రం ద్వారా మొక్కజొన్న కంకులు కాల్చే విధానం, ఉడికించే విధానాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పరిశీలించి రుచి చూసి బాగా ఉంది అంటూ ప్రశంసించారు. ఇలాంటివి మహిళా సంఘాల ద్వారా ప్రమోట్ చేయాలని డిఆర్డీఓ కు సూచించారు. వైద్య శాఖ ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య కేంద్రాన్ని పరిశీలించి రోజుకు ఎంతమందికి వైద్య సేవలకు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సెర్ఫ్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి మహిళలు ఏర్పాటు చేసిన స్టాలు పరిశీలించి పర్యావరణానికి హాని చేయని, భూమిలో కలిసిపోయే కవర్లు పరిశీలించారు. ఇలాంటి కవర్లు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పనకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా



హైదరాబాద్ ఇన్ స్టా బ్రూ ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద ఇన్ స్టా కాఫీని రుచి చూశారు. స్టాళ్లలో మంచినీటి సరఫరా ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ నరేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### -ఎమ్మెల్యే కడియం

**ధర్మసాగర్/మే21(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో 59లక్షల సిసి రోడ్ల ప్రారంభోత్సవం, అంగన్వాడీ కేంద్రం శంకుస్థాపన బుధవారం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ

ధర్మసాగర్ మండల కేంద్రంలో 59లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన నాలుగు సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంగన్వాడీ భవనాన్ని ఆరు నెలలలో పూర్తి చేయాలని, 12లక్షల నిధులు సరిపోకపోతే అదనపు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ధర్మసాగర్ గ్రామంలో మోడల్ కాలనీ, ఎస్సీ కాలనీలలో రోడ్లు, డ్రైన్లు నిర్మించాల్సిన అవసరం ఉందని త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్



ఇళ్ల పేరుతో ఉదరగొట్టిందని కానీ ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే ఏడాదిలో 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లను ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాని స్పష్టం చేశారు. ధర్మసాగర్ గ్రామానికి 68ఇల్లు మంజూరు అయ్యాయని, ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మంజూరు అయిన రెండు నెలలలో ఇంటి నిర్మాణం చేపట్టకపోతే మంజూరు రద్దు అవుతుందని తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణం 600అడుగుల లోపు ఉండాలని, 600అడుగులు దాటితే బిల్లులు రావడం ఇబ్బంది అవుతుందని తెలిపారు. రైతు రుణ మాఫీ, సన్నాలకు 500బోనస్, రైతు భరోసా పథకాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా



కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై మీ అందరి ఆశీర్వాదలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

### -కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**పర్వతగిరి/మే21(జర్నలిస్ట్ వార్త):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఐ కే పీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించినారు. సెంటర్ నిర్వహకులతో, రైతులతో మాట్లాడి సెంటర్ నిర్వహణ గురించి వివరాలు తెలుసుకున్నారు. సెంటర్ లో ఉన్న ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ రైతులు వినియోగించు కోవాలని తెలిపారు. అదేవిదంగా వడగళ్ళ వర్షం, పిడుగులు పడుతూ ఉరుములు, మెరుపు లు వచినప్పుడు రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని, చెట్ల కింద ఉండకూడదని రూంలోకి వెళ్లి కూర్చోవాలని, అందరు చెప్పులు వేసుకొని ఉండాలని, ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. పాడి క్లీనర్ తో రైతులు వడ్లు పట్టటం చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేసినారు. ఓ పీ ఎం ఎస్ డేటా ఎంట్రీ వెంట వెంటనే పూర్తి చేసి రైతులకు డబ్బులు వెంటనే పడేలా చూడాలని తెలిపారు. మిల్లులలో ధాన్యం త్వరగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని డీ ఎం ఓ ను ఆదేశించారు. తహసీల్దార్ తో సమన్వయ%శీ% చేసుకొని హమాలీల సంఖ్య పెంచుకొని త్వరగా ధాన్యం మిల్లులకు తరలించాలని సెంటర్ ఇంచార్జి లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు పొందిన

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్

### - సన్మానించిన మండల స్థాయి నాయకులు కార్యకర్తలు



**ములుగు/మే 21(జర్నలిస్ట్ వార్త):** గత నెలలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సుధాకర్ గుర్తించబడి అవార్డు పొందడం అభినందనీయమన్నారు. చాలా కాలంగా అనేక పోరాట ఉద్యమాల్లో పాల్గొని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో తమ వంతుగా క్రియాశీల పాత్రను పోషించిన వ్యక్తికి గుర్తింపు లభించడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పని చేస్తున్న ఆయన రాజకీయ భవిష్యత్తు కలిగి ప్రజా పార్టీలో కీలక బాధ్యతను పొందుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు పొందిన దారుణంగా తనను సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. దళిత జాతి కోసం జరిగిన పోరాట ఫలితాల్లో ఆయన పాల్గొన్నానని చెప్పారు. దళిత జాతి అభ్యున్నతి కోసం తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ, పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి జంపాల చంద్రశేఖర్ గారు జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ జిల్లాయూత్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న గోవిందరావుపేట మండల మహిళా అధ్యక్షురాలు మద్దాల నాగమణి, మాజీ ఎంపిటిసి గోపి దాసు, ఏడుకొండలు జనార్దన్ రెడ్డి, కట్ల జనార్దన్ రెడ్డి, గోవిందరావుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు, తండ కృష్ణ మాజీ సర్పంచ్ గోవిందరావుపేట జోగా రాజు నాయక్, సారయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా రుతుపవనాల రాక

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కావాలి

## జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం

హైదరాబాద్,**మే21(జర్నలిస్ట్ వార్త):** ప్రస్తుత వర్షాకాల సీజన్ లో ఈ నెలాఖరులోగా రుతుపవనాలు ప్రవేశిస్తున్నా యని, దీనితో రాష్ట్రంలోని పలు జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున, ఏవిధమైన విపత్తులు జరుగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ రాష్ట్రంలో మే మాసాంతం వరకే రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో జిల్లాలకు ముందస్తు చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తగు మార్గదర్శకాలను విడుదల చేశారు. గత 2024 ఆగస్టు మాసంలో వచ్చిన భారీ వర్షాలతో సకాలంలో ఎన్డీఆర్ఎఫ్ దళాలు చేరుకోక పోవడంతో జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని, ముందస్తుగానే ఈసారి 12 స్టేట్ డిసాస్టర్ రిలీఫ్ ఫోర్స్ లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ఒక్కో టీమ్ లో తెలంగాణా స్పెషల్ పోలీస్ కు చెందిన 100 సుశిక్షితులైన పోలీసులు ఉంటారని, ఈ బృందాలను రాష్ట్రంలోకి పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేశామని చెప్పారు. తద్వారా, ఎక్కడైనా భారీ వర్షాలు, తుఫానులు వచ్చినా, వెంటనే సమీపంలోని ఎన్డిఆర్ఎఫ్ ఈ బృందాలు చేరుకుంటాయని కలెక్టర్లకు తెలిపింది. దీనితో పాటు, ఈ సారి 3 ఎన్డిఆర్ఎఫ్ బృందాలు హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చే జిల్లాల్లో ఈసారి ప్రత్యేకంగా అదనపు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఔఆఖీఈ కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న అన్ని ఫైర స్టేషన్లలో సిబ్బందికి ప్రత్యేకంగా విపత్తుల నివారణ చర్యలపై శిక్షణను ఇప్పించామని అన్నారు. హైదరాబాద్ తోపాటు శివారు ప్రాంతాలకు తక్షణమీ స్పందించేలా హైడ్రా బృందాలను ఏర్పాటు చేసాం. భారీ వర్షాలు, ఆకస్మిక వర్షాలు వస్తే నష్టాలను తగ్గించడానికి పై చర్యలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశముంటే, సంబంధిత జిల్లాలకు కేటాయించిన బృందాలతో టచ్ లో ఉండాలని ఆయా బృందాల వివరాలు సంబంధిత అధికారులకు కూడా ఇవ్వాలని సూచించారు. అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల ఫైర్ ఆఫీసర్లతో సంప్రదిస్తూ, స్టేట్ డిజాస్టర్ ఫోర్స్ సేవలను పొందాలని, అత్యవసర పరిస్థితుల్లో ఔఆఖీఈ సేవలు కావాలంటే స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖతో టచ్ లో ఉండాలని పేర్కొన్నారు. విపత్తుల నివారణలో సుశిక్షితులైన సింగరేణి కాలరీస్ సిబ్బంది సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. తమ జిల్లాలోని వరదలు, వర్షాల వల్లముంపు ప్రాంతాలు, ఇతర సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీచేశారు.

# చదువు కొనాల్సిందేనా?




- ఉచిత ప్రభుత్వ విద్యాసంస్థలు మూసివేస్తారా?
- ప్రైవేటు విద్యావ్యవస్థను ఎందుకు ప్రోత్సహిస్తున్నారు?
- ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం పేద విద్యార్థులే
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 10లో ఎందుకు తప్పారు?
- ప్రైవేట్ విద్యార్థులు 10 తప్పితే ఫీజులు కట్టడం ఎందుకు?
- ఇలాంటి పరిస్థితులపై ప్రశ్నించాల్సిందేవరూ?
- గందరగోళంగా తయారైన విద్యావ్యవస్థ పురోగతి

## ప్రభుత్వ విద్యాసంస్థల పూర్వవైభవం కళేనా?

**వరంగల్/మే 21(జర్నలిస్ట్ వార్త):**
గత కొన్ని సంవత్సరాలకు క్రితం ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చదువుకునే వారు. విద్యార్థుల సంఖ్య ఊహించే అవకాశమే లేనంతగా ప్రభుత్వ పాఠశాలలు కన్నుల పండువగా కనిపించేవి. వేల సంఖ్యలో విద్యార్థులు చదువుకుని అన్ని ప్రభుత్వ శాఖల్లో పూర్వ విద్యార్థులు ఉద్యోగులుగా ప్రస్తుతం కొనసాగుతున్నారనడానికి ఆశ్చర్యం లేదు. ఎంతోమంది ఉన్నతమైన విద్యను అభ్యసించి, మరి కొంతమంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొని క్రీడా నైపుణ్యతను ప్రదర్శింపజేసి స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ఇలా కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత చదువుకున్న వారి సంఖ్య పెరుగుతూ పోయింది. అప్పుడు ఉద్యోగాల అవకాశం లేక, చదువుకున్న వారంతా ఖాళీగా ఉండి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ప్రైవేటు పాఠశాలలను రూపొందించుకున్నారు. అందులో అధ్యాపకులుగా నిరుద్యోగులను ఎంపిక చేసుకుని, ఒక్కొక్కటిగా ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను స్థాపించుకుంటూ వెళుతూనే ఉన్నారు. దురదృష్టం ఏమిటంటే ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రభుత్వాలే ప్రోత్సహిస్తున్నాయి. గతంలో ప్రైవేట్ పాఠశాలలు నోటికో కోటికో ఒక్కటి లేక రెండు కనిపించేవి. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తక్కువగా కనిపిస్తుంది. పాఠశాలల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విషయానికి వస్తే రెండు ఎక్కువగానే కనిపిస్తున్నాయి. విద్యా సంస్థలు పెరిగిపోయాయి, విద్యార్థుల సంఖ్య పెరిగిపోయింది. ఈ పరిస్థితిలో విద్యను వ్యాపారంగా భావించిన ప్రైవేటు యాజమాన్యాలు ప్రభుత్వాని కంటే ముందస్తుగా భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించింది. స్టేట్ సిలబస్, ఐఐటి కోచింగ్ పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించాయి. దీంతో ప్రతి ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తారా స్థాయికి చేరుకుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభుత్వ విద్యాసంస్థలు దివాలా తీసినట్లుగా తయారయ్యాయి. అడుపాదడుపా అన్న చెందంగా విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనిపిస్తుంటే ఓర్చుకోలేని ప్రైవేటు విద్యాసంస్థలు వాటిపై సీత కన్నేసాయి. ఉన్న విద్యార్థుల సంఖ్యను కాస్త లాగేసుకుని ప్రభుత్వ విద్యాసంస్థలను పూర్తిస్థాయిలో మూసివేసే విధంగా ప్రయత్నిస్తున్నాయి. అందుకు నిదర్శనంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల జాబితా, తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల పుణ్యమా అని ప్రైవేట్ విద్యాసంస్థలవారు సేకరించారు. క్రమం తప్పకుండా ప్రతిరోజు తమ విద్య వ్యవస్థ అనుకూలంగా ఉందని తల్లిదండ్రులను నమ్మబలికించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆర్థిక స్తోమత లేని తల్లిదండ్రులు కచ్చితంగా వారికి కుదరదనే చెబుతున్నారు. దీంతో ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు నిరాశతో తిరిగి వెళుతున్నారు. గతంలో విద్యార్థుల సంఖ్య చూడడానికి రెండు కళ్ళు చాల లేనంత విశాలంగా కనిపించేది. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో నూతన విద్యా విధానానికి ప్రణాళికలు రూపొందిస్తారు. పూర్వ వైభవం తిరిగి వస్తుందని ఆశపడిన వారికి మళ్లీ నిరాశ ఎదురయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత పూర్వ వైభవం అనే మాట కలగానే మిగిలిపోతుందని పరిస్థితులు రుజువు చేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యా విధానం అందుబాటులో ఉండేది. ఇప్పుడు ప్రైవేటు విద్యా వ్యవస్థను ప్రభుత్వం ప్రోత్సహించడంతో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేట్ విద్యా వ్యవస్థలో చేర్పిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల, తల్లిదండ్రుల జాబితాను ప్రైవేటు విద్యా సంస్థలకు అందించాల్సిన అవసరం ఏముంది? ప్రైవేటు విద్యావ్యవస్థను ప్రభుత్వ ఉద్యోగులే ప్రోత్సహిస్తున్నప్పుడు చదువు కొనుక్కోక తప్పదు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చదివిస్తున్న తల్లిదండ్రులు కాస్త ఆర్థిక వనరులు కలిగి ఉన్నవారు కాబట్టి వారికి సాధ్యమవుతుంది.

### మిగతా వారి సంగతి ఏమిటి?

దాదాపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులంతా నిరుపేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి పిల్లలు మాత్రమే. ఆర్థికం కలిగిన ఏ ఒక్కరి పిల్లలు ప్రభుత్వ విద్యా సస్థల్లో చదివించడం లేదు. సోషల్ వెల్ఫేర్, వివిధ గురుకులాల్లో చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు ఆర్థికం కలిగిన కుటుంబాలకు చెందిన విద్యార్థులూ ప్రవేశ పరీక్షలకు హాజరై పోటీ పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికి ఆసక్తి చూపించని తల్లిదండ్రులు సోషల్ వెల్ఫేర్, గురుకులాలకు చెందిన అవకాశాలకు ముందంజలో ఉంటూ పోటీ పడడం, రాసిన తర్వాత ఒక్కొక్క హాస్టల్ వ్యవస్థలో పైరవీలు, డబ్బులు వెచ్చించడం వంటి ప్రయత్నాలను ప్రేరేపించి, పేద విద్యార్థులకు అవకాశమే దక్కకుండా చేస్తున్నారు. ఇలా అన్ని చోట్లలో ధనికుల కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అవకాశాలు వర్తించినప్పుడు మిగతా వారి సంగతేమిటని బాధిత వర్గాలు ప్రశ్నిస్తున్నాయి? అందుకు నిదర్శనం ప్రతి సోషల్ వెల్ఫేర్, గురుకులాలలో పైరవీలకు చెందిన లెటర్ ప్యాడ్స్ విచారిస్తే తెలుస్తాయని బాధిత వర్గాలు అంటున్నాయి.

### పేద విద్యార్థులకు ద్రాక్షలా మారిన విద్యా విధానం

వరంగల్ జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు తెలిపిన ప్రకారం వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1028 పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. అందులో 1 లక్షా 30 వేల 280 మంది విద్యార్థులు చదువుతున్నారు. 7446 మంది ఉపాధ్యాయులు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు బోధిస్తున్నారు. అయినప్పటికీ ప్రతి సంవత్సరం విద్యార్థులు 10వ, తరగతి పరీక్షలో ఫెయిల్ అవుతూనే ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, చదువుతున్న నిరుపేద విద్యార్థులపై పూర్తిస్థాయిలో నిర్లక్ష్య ధోరణి వారికి శాపం గా మారిందని చెప్పాలి. పాఠశాలలో పరిశుభ్రత ఉండదు, విద్యార్థులకు సరైన బోధన కరువు, నాణ్యమైన భోజన వసతి లేదు, గురుకులాలకు చెందిన హాస్టల్ అవకాశాలు తక్కువే. ఇలా ప్రతి సందర్భంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా విధానం అందని ద్రాక్షలా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలన్నీ చేయడం వల్ల నిరుపేద విద్యార్థులు చదువుకోవడం మానేస్తారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదువు కొనుక్కునే ఆర్థిక స్తోమత ఉండదు. నిరుపేద విద్యార్థులు తరతరాలుగా కూలీలుగా జీవించే విష ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధిత వర్గాలు భావిస్తున్నాయి. వ్యవస్థలో జరుగుతున్న విచిత్రమైన సంఘటనలు చూస్తుంటే ఓ తెలుగు చలనచిత్రంలోని సన్నివేశం గుర్తుకు వస్తుంది. బెండు అప్పారావు అనే చిత్రంలో పంచాయతీ బోర్డుకు చెందిన ప్రెసిడెంట్ అతనితోపాటు మరి కొంతమంది గ్రామానికి చెందిన పెద్దలు తమ నివాసాల నుంచి పంచాయతీ బోర్డు వైపు నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో ఓ వ్యక్తి ప్రెసిడెంట్ ను ఇలా ప్రశ్నిస్తారు. గ్రామానికి చెందిన రోడ్లు సరిగా లేవు, గుంతల మయంగా తయారయ్యాయి. పాఠశాల తరగతి గదులు శిథిలావస్థలో కనిపిస్తున్నాయి. కాస్త ఈ రెండు పనులు చేసి పుణ్యం మూట కట్టుకోవచ్చు కదా అంటారు. దీనికి ప్రెసిడెంట్ సమాధానం ఏమిటంటే రోడ్డు గుంతల మయంగా తయారు కావడం గ్రామంలో ని ప్రజలకే మేలు జరుగుతుందని అంటారు. ఓ నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ గర్భం దాల్చి, కానుపు కోసం ప్రసవ వేదనలో ఉన్నప్పుడు ఆటో సహాయంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే కుదింపులకు ఆ మహిళ పైసా ఖర్చు లేకుండా ప్రసవించిందని చెబుతారు. మరి పాఠశాల సంగతి ఏంటని ప్రశ్నించగా ప్రశ్నించిన వారికి ఎంత భూమి ఉందని ప్రెసిడెంట్ ప్రశ్నిస్తారు. అప్పుడు అతను అంతా పోగా ఓ నాలుగు ఎకరాల భూమి ఉందంటారు. పశువులు ఎన్ని ఉన్నాయి? పాల బేరం బాగానే చేస్తున్నావు కదా పశువుల సంఖ్య చెప్పమంటే ఒక పది పాడి గేదెలు ఉన్నాయని చెబుతారు. ప్రశ్నించిన అతనిని తన కుమారుడు బడికి వెళ్లకుండా పశువులను కాస్తే ఎలా ఉంటుంది అంటారు. అమ్మో అలాంటి పరిస్థితి మా పిల్లాడికి రాకూడదు అంటూ బెంబేలెత్తుతారు. అప్పుడ ప్రెసిడెంట్ ఇలాంటి పరిస్థితి మీ మా పిల్లల్లో



చోటు చేసుకోకుండా ఉండడానికి, నిరుపేద కుటుంబాల పిల్లలు బాగా చదివి ప్రయోజకులైతే మనకున్న అవసరాలు ఎవరు తీరుస్తారు? అందువల్లే ప్రభుత్వ పాఠశాల పట్టించుకోవడంలేదని బదులిస్తారు. అన్న చందంగా ప్రస్తుతం నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలలు మూసివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయేమోనని అనుమానాలు తలెత్తుతున్నాయి.

### పదవ తరగతి విద్యార్థులు ఎలా ఫెయిల్ అవుతారు?

విద్యాశాఖ సమాచారం ప్రకారం వరంగల్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 9237 మంది విద్యార్థులు హాజరైనారు. అందులో 8588 మంది పాస్ అయ్యారు. 636 మంది విద్యార్థులు ఫెయిల్ కాగా 13 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. మొత్తం 649 మంది పదో తరగతి విద్యార్థులు తప్పిపోవడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఫెయిల్ అవుతూనే ఉన్నారెందుకు? ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యా బోధన సక్రమంగా నిర్వర్తించడం లేదా? ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు ఫెయిల్ అయ్యారంటే వేల రూపాయల ఫీజులు ఎందుకు చెల్లించాలి? ఇలా విద్యార్థులు తప్పిపోతున్నారు అంటే కేవలం పాఠశాల యాజమాన్యాల నిర్లక్ష్యానికి మాత్రమే నిదర్శనమని బాధిత వర్గాలు విమర్శిస్తున్నాయి. తప్పిపోయిన విద్యార్థులు సప్లిమెంటరీ ద్వారా రాసుకునే అవకాశం మళ్లీ చేకూరింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు పాస్ అయ్యే విధంగా కష్టపడి సాధించుకోవాలి.

## సప్లమెంటరీ ద్వారా విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేయాలి



వరంగల్ జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్

పదవ తరగతి పరీక్షల్లో తప్పిపోయిన విద్యార్థులు సప్లమెంటరీ ద్వారా తమ ప్రతిభను కనబరిచి పదవ తరగతి పూర్తి చేసుకునే దిశగా ప్రయత్నించాలని వరంగల్ జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్ సూచించారు.నూతన విద్యా విధానానికి ప్రభుత్వ ఆదేశానుసారం ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని నిర్వర్తిస్తూ విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలల్లో నూతన విద్యా బోధన ప్రారంభమైందన్నారు. డిజిటల్ పద్ధతిలో విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించే విధానం రూపొందించామని చెప్పారు. నిజానికి చెప్పాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అదే గ్రామంలో పాఠశాలకు దగ్గరగా ఉండాలి అన్నారు. అలాకాకుండా ప్రతిరోజు వరంగల్ హనుమకొండ నుంచి ప్రయాణం చేసి పాఠశాలకు వెళ్లడం. తిరిగి పాఠశాల ముగింపు సమయానికి మునుపే ప్రయాణానికి సిద్ధమవుతూ సర్దుబాటు చేసుకునే క్రమంలో ఆలోచనలో పడతారు. అలాంటప్పుడు విద్యా విధానం కాస్త నిర్లక్ష్యానికి దారి తీసే ప్రమాదం ఉంటుందన్నారు. ఒకవేళ ప్రభుత్వ ఆదేశానుసారం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం ప్రశ్నిస్తూ ఏదైనా యాక్షన్ తీసుకునే ప్రయత్నం చేస్తే చాలు, తక్షణమే రికమండేషన్ ఫోన్ కాల్స్ రావడం వల్ల ఎలాంటి యాక్షన్ తీసుకోకుండా పోతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితమైన నాణ్యతతో కూడిన విద్యను అందించడమే ఉపాధ్యాయులుగా బాధ్యత అన్నారు. ఏ విద్యార్థి చదువు కొనుక్కోవలసిన పరిస్థితి రాకూడదు అన్నారు. వరంగల్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో తయారయ్యాయి. ఇట్టి విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యను అందించేందుకు పట్టుదలతో కృషి చేస్తున్నామని తెలిపారు. లక్షల రూపాయలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువు పేరిట ఖర్చుపెట్టి ఆర్థికంగా నష్టాలు పాలు కావద్దన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు గుర్తించి తమ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి, ఆర్థిక నష్టాల నుంచి విముక్తి పొందాలని కోరారు.



# ప్లేఆఫ్స్ కు ముంబై

## విజృంభించిన సూర్యకుమార్

## అదరగొట్టిన శాంట్నర్, బుమ్రా -ముగిసిన ఢిల్లీ కథ



ముంబై: సూర్యకుమార్ యాదవ్ (43 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సలతో 73 నాటౌట్) మెరుపులతోపాటు శాంట్నర్ (3/11) తిప్పేయడంతో.. ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్సకు దూసుకెళ్లింది. బుధవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ముంబై 59 పరుగులతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. తప్పనిసరిగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో ఓడిన ఢిల్లీ నాకౌట్ రేసు నుంచి అవుటైంది. మరొక్క మ్యాచ్ మాత్రమే మిగిలివున్న ఢిల్లీ ఆ పోటీలో నెగ్గినా 15 పాయింట్లే అవుతాయి. ఇక ఐదుసార్లు టైటిల్ గెల్చుకున్న ముంబై ప్లే ఆఫ్స్ చేరడం ఇది 11వసారి. గుజరాత్, బెంగళూరు, పంజాబ్ జట్లు ఇప్పటికే ప్లే ఆఫ్స్ బెర్తులను ఖరారుచేసుకున్న సంగతి తెలిసిందే.

తొలుత ముంబై 20 ఓవర్లలో 180/5 స్కోరు చేసింది. తిలక్ వర్మ (27), నమన్ ధిర్ (24 నాటౌట్), రికెల్టన్ (25) రాణించారు. ముకేశ్ 2 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో ఢిల్లీ 18.2 ఓవర్లలో 121 పరుగులకే కుప్పకూలింది. సమీర్ రిజ్వీ (39), విప్రజ్ (20) టాప్ స్కోరర్లు. బుమ్రా 3 వికెట్లు తీశాడు. అనారోగ్యంతో ఢిల్లీ కెప్టెన్ అక్షర్ మ్యాచ్‌కు దూరమవడంతో.. డుప్లెసి సారథిగా వ్యవహరించాడు. సూర్య 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

బ్యాటర్లు విఫలం: ఛేదనలో ఢిల్లీ ఘోరంగా తడబడింది. ఓపెనర్లు డుప్లెసి (6), రాహుల్ (11) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. అభిషేక్ పోరెల్ (6)ను జాక్స్ అవుట్ చేయడంతో ఢిల్లీ 27/3తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో విప్రజ్, సమీర్ ఆదుకొనే ప్రయత్నం చేయడంతో.. పవర్‌ప్లే ముగిసే సరికి ఢిల్లీ 49/3తో నిలిచింది. అయితే, 8వ ఓవర్‌లో విప్రజ్‌ను శాంట్నర్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కిపంపడంతో.. నాలుగో వికెట్‌కు 28 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ధాటిగా ఆడగలిగే స్టబ్స్ (2)ను బుమ్రా ఎల్బీ చేయడంతో.. 10 ఓవర్లకే ఢిల్లీ సగం వికెట్లు చేజార్చుకొంది. రిజ్వీ, అశుతోష్ శర్మ (18) ఆరో వికెట్‌కు 38 పరుగుల భాగస్వామ్యంతో కొంతసేపు పోరాడారు. అయితే, 15వ ఓవర్‌లో వీరిద్దరినీ శాంట్నర్ అవుట్ చేయడంతో.. ఢిల్లీ ఓటమి ఖరారైంది. మాధవ్ తివారి (3), కుల్దీప్ (7), ముస్తాఫిజుర్ (0) సింగిల్ డిజిట్‌కే వెనుదిరిగారు.

ఆఖర్లో అదరగొట్టారు: మందకొడి పిచ్‌పై ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినా.. డెత్ ఓవర్లలో సూర్యకుమార్, నమన్ ఆరో వికెట్‌కు అజేయంగా 21 బంతుల్లో 57 పరుగులు జోడించడంతో ముంబై సవాల్ విసరగలిగే స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి శుభారంభం దక్కలేదు. రోహిత్ శర్మ (5) విఫలమైనా.. మరో ఓపెనర్ రికెల్టన్, విల్ జాక్స్ (13 బంతుల్లో 3 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 21) దూకుడుగా ఆడారు. దీంతో పవర్‌ప్లేను ముంబై 54/2తో ముగించింది. మూడు ఫోర్లు, సిక్స్‌తో జోరుమీదున్న జాక్స్‌ను ముకేశ్ వెనక్కిపంపడంతో.. రెండో వికెట్‌కు 25 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక, మధ్య ఓవర్లలో స్పిన్నర్లు కుల్దీప్, విప్రజ్ పరుగులను కట్టడి చేయడంతో.. 7-15 ఓవర్ల మధ్య ముంబై 60 పరుగులే చేయగలిగింది. ఏడో ఓవర్‌లో రికెల్టన్‌ను కుల్దీప్ అవుట్ చేసి షాకిచ్చాడు. ఈ దశలో సూర్య, తిలక్ ఆచితూచి ఆడుతూ.. నాలుగో వికెట్‌కు 55 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశారు. అయితే, కీలక సమయంలో తిలక్‌ను ముకేశ్ వెనక్కిపంపగా.. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (3)ను చమీర క్యాచవుట్ చేశాడు. కానీ, చివరి రెండు ఓవర్లలో సూర్య, నమన్ చెలరేగి 48 పరుగులు పిండుకోవడంతో.. ముంబై స్కోరు 180 పరుగుల మార్క్‌ను అందుకొంది. 19వ ఓవర్‌లో ముకేశ్ బౌలింగ్‌లో సూర్య సిక్స్‌తో ఫిఫ్టీ పూర్తి చేసుకోగా.. 4,6,6,4 బాదిన నమన్ ఏకంగా 27 పరుగులు రాబట్టాడు. చమీర వేసిన ఆఖరి ఓవర్‌లో సూర్య రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లతో ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

# కనక్‌కు స్వర్ణం




న్యూఢిల్లీ: భారత యువ షూటర్ కనక్ ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్‌లో స్వర్ణ పతకంతో సత్తా చాటింది. జర్మనీలోని సుల్ నగరంలో బుధవారం జరిగిన ఈ మెగా ఈవెంట్‌లోని మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్స్‌లో 17 ఏళ్ల కనక్ 239 పాయిం ట్లు స్కోరు చేసి విజేతగా నిలిచింది. మాల్దోవాకు చెందిన అన్నా దుల్క్‌కు రజతం, తైపీ షూటర్ యెన్ చెంగ్‌కు కాంస్యం దక్కాయి.

# నగాల్ పరాజయం



పారిస్: భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ ఫ్రెంచ్ ఓపెన్ సింగిల్స్ మెయిన్ డ్రాకు అర్హత సాధించడంలో విఫలమయ్యాడు. బుధవారం జరిగిన క్వాలిఫయింగ్ రెండో రౌండ్‌లో సుమిత్ 2-6, 4-6తో జూరిజ్ రోడియోనోవ్ (ఆస్ట్రియా) చేతిలో చిత్తయ్యాడు. అంతకుముందు జరిగిన తొలి రౌండ్‌లో మిచెల్ క్రూగెర్ (అమెరికా)పై సుమిత్ గెలిచాడు.

# యూపీఐ లావాదేవీలు ఇక మరింత సురక్షితం: కేంద్రం

### మొబైల్ ఆర్థిక మోసాల కట్టడికి కేంద్రం చర్యలు

### 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) ఆవిష్కరణ

### ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి సంస్థలకు డిఐపి హెచ్చరికలు

### అనుమానిత నంబర్లకు రిస్క్ ఆధారిత వర్గీకరణ




దేశంలో మొబైల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలు, ఆర్థిక నేరాలను అరికట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. టెలికాం శాఖ (డాట్) బుధవారం 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) అనే నూతన వ్యవస్థను భాగస్వామ్య పక్షాలతో పంచుకోనున్నట్లు ప్రకటించింది. ఈ విశ్లేషణాత్మక సాధనం, సైబర్ మోసాల నివారణలో ఆర్థిక సంస్థలకు ముందుగానే కీలక సమాచారాన్ని అందించి అప్రమత్తం చేస్తుంది.

డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ లో భాగంగా అభివృద్ధి చేసిన ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ, ఏదైనా మొబైల్ నంబర్‌కు డిజిటల్ పద్ధతిలో డబ్బు పంపేటప్పుడు ఆ నంబర్‌తో ముడిపడి ఉన్న ఆర్థిక మోసాల ప్రమాదాన్ని తెలియజేస్తుంది. దీనివల్ల సైబర్ రక్షణ మరింత పటిష్టమవడంతో పాటు, ధృవీకరణ ప్రక్రియలు మెరుగుపడతాయని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒక మొబైల్ నంబర్ ఆర్థిక మోసాలకు పాల్పడే అవకాశం ఎంత ఉందనేదాని ఆధారంగా దానికి 'మధ్యస్థం', 'అధికం' లేదా 'అత్యంత అధికం' అనే రిస్క్ కేటగిరీలను ఈ ఎఫ్ఆర్ఐ నిర్ధారిస్తుంది. దేశవ్యాప్తంగా 90 శాతానికి పైగా యూపీఐ లావాదేవీలు నిర్వహిస్తున్న ఫోన్‌పే, పేటీఎం, గూగుల్ పే వంటి ప్రముఖ యూపీఐ వేదికలు ఇప్పటికే ఈ డీఐపీ హెచ్చరికలను తమ వ్యవస్థలలో అనుసంధానించుకునే ప్రక్రియను ప్రారంభించాయి. ఒక ప్రముఖ యూపీఐ సంస్థ, అనుమానిత లావాదేవీల విషయంలో కొంత జాప్యం చేస్తూ, వినియోగదారులకు హెచ్చరికలు పంపి, వారి అనుమతి తీసుకునే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇతర బ్యాంకులు కూడా ఈ సమాచారాన్ని సైబర్ మోసాల నివారణకు చురుగ్గా వినియోగిస్తున్నాయని పేర్కొంది. దేశంలో యూపీఐ చెల్లింపులు అత్యంత ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో, ఈ కొత్త వ్యవస్థ లక్షలాది మంది పౌరులను సైబర్ మోసాల బారిన పడకుండా కాపాడగలదని భావిస్తున్నారు. అనుమానిత మోసాలపై టెలికాం, ఆర్థిక రంగాల్లో త్వరితగతిన, సమష్టిగా చర్యలు తీసుకోవడానికి ఎఫ్ఆర్ఐ వీలు కల్పిస్తుంది. సైబర్ నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు తేలిన, పునఃపరిశీలనలో విఫలమైన, నిర్దేశిత పరిమితులను మించిన మొబైల్ నంబర్ల జాబితాను టెలికాం శాఖకు చెందిన డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ క్రమం తప్పకుండా సంబంధిత సంస్థలతో పంచుకుంటుంది. ఈ నంబర్లను కూడా సాధారణంగా ఆర్థిక మోసాలకు ఉపయోగిస్తుంటారు. ఏదైనా అనుమానిత మొబైల్ నంబర్‌ను గుర్తించిన వెంటనే, దానిపై విశ్లేషణ జరిపి, ఆర్థిక రిస్క్ స్థాయిని నిర్ధారించి, ఆ సమాచారాన్ని డీఐపీ ద్వారా అన్ని భాగస్వామ్య పక్షాలకు ఎఫ్ఆర్ఐ తక్షణమే తెలియజేస్తుంది. టెలికాం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి, జాతీయ స్థాయిలో సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అమలు చేయడానికి, భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయడానికి టెలికాం శాఖ కట్టుబడి ఉందని, తద్వారా పౌరులందరికీ సురక్షితమైన టెలికాం వాతావరణాన్ని కల్పిస్తామని డాట్ స్పష్టం చేసింది.

# కలరా వ్యాక్సిన్ హిల్‌కాల్ ఫేజ్-3 పరీక్షలు విజయవంతం




హైదరాబాద్ :భారత్ బయోటెక్ త్వరలో మరో వినూత్న వ్యాక్సిన్‌ను మార్కెట్లోకి విడుదల చేసేందుకు రెడీ అవుతోంది. కలరా మహమ్మారిని అడ్డుకునేందుకు కంపెనీ అభివృద్ధి చేస్తున్న 'హిల్‌కాల్' వ్యాక్సిన్ మూడో దశ (ఫేజ్-3) పరీక్షలు 1,800 మందిపై విజయవంతంగా పూర్తి చేసినట్టు వెల్లడించింది. దేశంలోని 10 కేంద్రాల్లో 1,800 మందిని వారి వయసు ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించి కంపెనీ ఈ పరీక్షలు పూర్తి చేసింది. 'వ్యాక్సిన్లు అవసరమైన వ్యక్తులకు అందుబాటు ధరల్లో, సమర్థవంతమైన వ్యాక్సిన్లను అందజేయాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం' అని భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా చెప్పారు. కలరా సోకకుండా ముందు జాగ్రత్తగా నోటి ద్వారా ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవచ్చు. ప్రస్తుతం ఏటా ప్రపంచవ్యాప్తంగా 28.6 లక్షల మంది కలరా బారిన పడుతుంటే వారిలో 95,000 మంది మృత్యువాత పడుతున్నారు.

# అడ్వాన్స్ టిప్ పై ఉబర్‌కు నోటీసు




న్యూఢిల్లీ: కస్టమర్లు వేగవంతంగా సర్వీస్ కావాలనుకుంటే అడ్వాన్స్‌గా టిప్ ఇచ్చే విధంగా ఒత్తిడి చేస్తున్నందుకు ఉబర్‌కు కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సీసీపీఏ) నోటీసు జారీ చేసింది. కస్టమర్లు సర్వీస్ పొందడానికి ముందే టిప్ ఇచ్చేలా చేసే చర్య తీవ్ర ఆందోళనకరం, అనైతికమని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తన సోషల్ మీడియా వేదికపై వ్యాఖ్యానించారు. ఒక సేవను అందుకున్న అనంతరం దానికి సంతృప్తి చెందితే మెచ్చుకుంటూ ఇచ్చేది టిప్ అని, అంతే తప్పితే ముందుగానే ఒత్తిడి చేసి వసూలు చేసేది కాదని పేర్కొంటూ ఆ వ్యవహారంపై దర్యాప్తు జరపాలని సీసీపీఏను మంత్రి ఆదేశించారు. ఆయన ఆదేశం మేరకు సీసీపీఏ బుధవారం ఉబర్‌కు నోటీసు జారీ చేసింది.

# 'అసుర హననం'..

## 'హరిహర వీరమల్లు' మూడో పాట ఆవిష్కరణ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు.అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కోక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.






# మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

## కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్. 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం. ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా, ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు.

# అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

## విడుదల ప్లాన్ జూలైకి వాయిదా



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట.

# అక్కర్లేని సలహాలు వినను: ఖుషీ కపూర్!

అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలిగా పెద్ద కుమార్తె జాన్వీకపూర్ లెగసీని ముందుకు తీసుకువెళుతోంది. జాన్వీతో పాటు, ఇటీవల శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ కూడా రేసులోకి వచ్చింది. ఖుషీ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించింది. ది ఆర్చీస్ వెబ్ సిరీస్ తో ఆరంగేట్రం చేసిన ఖుషీ ఆ తర్వాత లవ్ యాపా, నాదానియాన్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లు అయ్యాయి. ది ఆర్చీస్ అంతగా మెప్పించలేదు. ఆ మూడింటిలో నటీనటుల ప్రదర్శనపైనా అంతగా ప్రశంసలు లేవు. అయితే తనపై వచ్చిన విమర్శలపై ఖుషీ కపూర్ తాజా ఇంటర్వ్యూలో స్పందించింది. విమర్శలు నిర్మాణాత్మకంగా ఉంటే వాటిని పట్టించుకుంటానని, ఒకవేళ అక్కర్లేని విమర్శలు చేస్తే దానిని పట్టించుకోవాల్సిన పని లేదని కూడా ఖుషీ కపూర్ అభిప్రాయపడింది. తన కెరీర్ ఎదుగుదలకు సహకరించే విమర్శలు కావాలని స్పష్టంగా చెప్పింది. కెరీర్ ప్రారంభంలో తనకు ఇవేవీ అర్థం కాలేదని, నెమ్మదిగా మూడు ప్రాజెక్టులు చేసాక ఇప్పుడు సమాధానమిచ్చే వయసు వచ్చిందని కూడా ఖుషీ చెప్పింది. ఇప్పుడు అన్నిటికీ ప్రతిస్పందించగలనని ఖుషీ అంది. నాకు ప్రతిదీ వినే అలవాటు ఉంది. ప్రతిదీ విని నేర్చుకుంటున్నాను.. మెరుగు పరుచుకుంటున్నాను.. అవసరం లేని కువిమర్శల్ని పట్టించుకోనని కూడా ఖుషీ తెలిపింది. నేను సినిమా సెట్ల చుట్టూ పెరిగినందున (నటన పట్ల) ప్రేమ మొదటి నుంచీ ఉంది... సౌకర్యం ఉంది... మనం ఎంపిక చేసుకునేవాటిపై నమ్మకంగా ఉంటాం. నేను మూడు సినిమాలు చేసినందున ఇప్పుడు ఎక్కువ స్వరం వినిపించగలనని భావిస్తున్నాను. నేను నా ఆలోచనలను కొంచెం ఎక్కువగా వ్యక్తపరచగలను.. అని చెప్పింది. జోయా అక్తర్ దర్శకత్వం వహించిన 'ది ఆర్చీస్' 2023 లో ఖుషీ కపూర్ బెట్టీ కూపర్ పాత్రతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత 2025 లో లవ్‌యాప - నాదానియన్ అనే రెండు చిత్రాలలో నటించింది. లవ్ యాపాలో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటించాడు. నాదానియన్ తో సైఫ్ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా పరిచయం అయ్యాడు.



# ఓటీటీలోకి వచ్చేస్తున్న 'రానా నాయుడు 2'




ప్రముఖ నటులు విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి కలిసి నటించిన వెబ్ సిరీస్ 'రానా నాయుడు' మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఈ సిరీస్ రెండో సీజన్ జూన్ 13 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మొదటి సీజన్ అనూహ్య విజయం సాధించడంతో, రెండో సీజన్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

2023లో నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో విడుదలైన 'రానా నాయుడు' మొదటి సీజన్, వీక్షకుల నుంచి విశేష స్పందన అందుకుంది. ఈ సిరీస్ బ్రేక్‌అవుట్ హిట్‌గా నిలవడంతో, నిర్వాహకులు రెండో సీజన్‌ను మరింత ఉత్కంఠభరితంగా, ఆసక్తికరమైన కథాంశంతో తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ప్రేక్షకులను ఆకట్టుకునేలా సరికొత్త హంగులతో సీజన్ 2 రూపుదిద్దుకుంది.

'రానా నాయుడు' సిరీస్ ను సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ సంస్థలు దీనిని నిర్మించాయి. కరణ్ అన్షుమాన్‌తో పాటు సుపర్న్ ఎస్. వర్మ, అభయ్ చోప్రాలు దర్శకత్వ బాధ్యతలు పంచుకున్నారు.సీజన్ 2లో కూడా వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించగా వారితో పాటు అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి ఖర్బందా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా వంటి ప్రముఖ తారాగణం కూడా ఈ సిరీస్‌లో భాగం అయ్యారు. ఈ స్టార్ కాస్టింగ్ తో రెండో సీజన్ మరింత ఆకర్షణీయంగా ఉండబోతోందని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది జూన్‌లో నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ ఉత్కంఠభరిత సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.



# పరభాషా నటుడికి తెలుగులో మంచి పాపులారిటీ

కరోనా కాలంలో థియేటర్లు లేకపోవడంతో తెలుగు ఆడియన్స్ భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల సినిమాలనూ చూశారు. ఓటీటీ బాగా పుంజుకుంది కూడా అప్పుడే. ఆ టైమ్ లో అన్ని ఇండస్ట్రీల్లోకెల్లా ఎక్కువ లాభపడిన ఇండస్ట్రీ అంటే మలయాళ ఇండస్ట్రీనే. మాలీవుడ్ ఎంతో కాలంగా మంచి సినిమాలు తీస్తున్నప్పటికీ ఆ ఇండస్ట్రీకి దేశ వ్యాప్తంగా పేరొచ్చింది మాత్రం కరోనా పాండమిక్ తర్వాతే.మలయాళ సినిమాలు ఓటీటీలో మంచి ఆదరణ పొందిన నేపథ్యంలో అక్కడి హీరోలు కొందరికి వేరే భాషల్లో కూడా మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. అలా మలయాళ హీరోలకు కొందరికి తెలుగులో కూడా మంచి గుర్తింపు లభించింది. వారిలో ముందు చెప్పుకోవాల్సింది టొవినో థామస్. ఓటీటీ సినిమాలతోనే టొవినోకి ఇక్కడ కూడా మంచి ఫాలోయింగ్ వచ్చింది.2018, ఏఆర్ఎం సినిమాలకు థియేటర్లలో కూడా మంచి ఆదరణ రావడానికి టొవినోకి ఓటీటీ ద్వారా వచ్చిన ఫాలోయింగ్, క్రేజే కారణం. కానీ ఈ మధ్య టొవినో క్రేజ్, మార్కెట్ కాస్త తగ్గింది. సరిగ్గా ఆ టైమ్ లోనే బాసిల్ జోసెఫ్ రంగంలోకి దిగి తెలుగులో తిరుగులేని ఫాలోయింగ్ ను దక్కించుకున్నాడు. మలయాళ హీరోగా బాసిల్ జోసెఫ్ కు తెలుగులో నెక్స్ట్ లెవెల్ క్రేజే ఉంది.అతను నటించిన జయ జయ జయహే, నూనాక్కుళి, సూక్ష్మదర్శిని, గురువాయూర్ అంబలనదాయిల్, ప్రవిన్‌కుడు షాపు సినిమాలతో పాటూ రీసెంట్ గా వచ్చిన పొన్ మ్యాన్ బాసిల్ ఫాలోయింగ్ ను తెలుగులో మరింత పెంచింది. ఇప్పుడు తాజాగా బాసిల్ నటించిన మరణ మాస్ సినిమాతో మరోసారి ఆడియన్స్ ను ఇంప్రెస్ చేస్తున్నాడు. బాసిల్ చేస్తున్న సినిమాలు, తన నటన తెలుగు ఆడియన్స్ కు బాగా నచ్చుతున్నాయి.బాసిల్ సినిమా వస్తుందంటే తెలుగు ఆడియన్స్ ఎగబడి చూడ్డానికి రెడీ అయిపోతున్నారు. అతను చేశాడంటే సినిమాలో ఏదో మంచి కంటెంట్ ఉండే ఉంటుందని మనోళ్లు ఫిక్స్ అయిపోయారు. కేవలం కామెడీ పాత్రలే కాకుండా నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కూడా బాసిల్ భలే ఒదిగిపోతున్నాడు. ఇప్పటివరకు తన నుంచి వచ్చిన ప్రతీ సినిమా ఆడియన్స్ ను ఆకట్టుకున్నదే. ఒక్కమాటలో చెప్పాలంటే బాసిల్ ను తెలుగు ఓటీటీలో ఎదిగిన మలయాళ హీరోగా చెప్పొచ్చు. బాసిల్ జోసెఫ్ మంచి యాక్టరే కాదు అతను డైరెక్టర్ గా ఇప్పటివరకు తన నుంచి మూడు సినిమాలు కూడా వచ్చాయి. మొత్తానికి మల్టీ టాలెంటెడ్ బాసిల్ సొంత భాషతో పాటూ వేరే భాషలో కూడా మంచి పాపులారిటీని సొంతం చేసుకోవడం విశేషం.